సీసీ నిర్మాణానికి ప్రొసిడింగ్‌కా పీలనుఅం దజేస్తున్న ఎంపీ రాములు

ప్రొసీడింగ్ అందజేసిన ఎంపీ రాములు

అమ్రాబాద్/ఉప్పునుంతల, ఫిబ్రవరి 23: అమ్రాబాద్ మండలంలోని చిట్లంకుంట గ్రామం, ఉప్పునుంతల మండలం ఫిరట్వాన్‌పల్లిలో సీసీ రోడ్ల నిర్మాణానికి ప్రొసీడింగ్‌లను నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు పీ.రాములు హైదరాబాద్‌లోని క్యాంప్ కార్యాలయంలో ఆయా గ్రామ నాయకులకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిట్లకుంటకు రూ.25లక్షలు, ఫిరట్వాన్‌పల్లికి రూ.10లక్షలు ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల నాయకులు ఎంపీని సన్మానించారు. కార్యక్రమంలో కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లింగం, వెంకటేశ్, వెంకట్‌రావు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే గువ్వల పరామర్శ

కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే గువ్వల

ఉప్పునుంతల, ఫిబ్రవరి 23: మండల కేంద్రానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు బొల్లె మల్లయ్య తల్లి కాశమ్మ అనారోగ్యంతో గురువారం మృతిచెందింది. విషయం తెలుసుకున్న బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట పాలశీతలీకరణ కేంద్రం చైర్మన్ గోపాల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు శ్రీను, చిన్నజంగయ్య, సుధాకర్, బాలస్వామి, మల్లయ్య, అరుణ్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం

స్వామివారి కల్యాణంని ర్వహిస్తున్నప ండితులు

పెద్దకొత్తపల్లి, ఫిబ్రవరి 23: మండలంలోని దేవునితిర్మల్లాపూర్‌లో వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం కల్యాణోత్సవం నిర్వహించారు. అంతకుముందు అర్చకులు స్వామివారికి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రతాప్‌గౌడ్, జెడ్పీటీసీ గౌరమ్మ పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సత్యం, ఎంపీటీసీ ప్రతాప్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

అతిథి అధ్యాపకులను ఆటో రెన్యువల్ చేయాలి

- రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి శంకర్

అమ్రాబాద్, ఫిబ్రవరి 23: అతిథి అధ్యాపకులను ఆటో రెన్యువల్ చేయాలని అతిథి అధ్యాపకుల సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి శంకర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అతిథి అధ్యాపకులు పీరియడ్ విధానం ద్వారా కేవలం 7 నెలల వేతనాలు పొందుతున్నారన్నారు. ఈ విధానాన్ని రద్దుచేసి రెగ్యులర్ ద్యోగులతో సమానంగా 12 నెలల వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధం గా 10 సంవత్సరాల నుంచి పనిచేస్తున్న అతిథి అధ్యాపకులందరినీ ఆటో రెన్యువల్ చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు రమేశ్, ప్రధానకార్యదర్శి అంజనేయులు, కోశాధికారి సుష్మ, అతిథి అధ్యాపకులు మల్లయ్య, నాగరాజు, శ్రీకాంత్ మహేశ్ పాల్గొన్నారు.

శ్రీశైలంలో కంచి పీఠాధిపతి ప్రత్యేక పూజలు

ఆలయంలో ప్రవేశిస్తున్న కంచి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి

శ్రీశైలం, ఫిబ్రవరి 23: ఆదిశంకరాచార్యుల వారికి అత్యంత ప్రీతికరమైన క్షేత్రం శ్రీశైలం అని కంచి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి అన్నారు. శుక్రవారం ఆయన శ్రీశైల క్షేత్రంలోని హఠకేశ్వం, ఫాలధార, పంచధార, శారదా చంద్రమౌళీశ్వరులను దర్శించుకుని ఆదిశంకరాచార్యులకు పాద పూజ చేశారు. అనంతరం శ్రీశైలంలోని శ్రీదేవి వేదవిద్యాలయాన్ని సందర్శించి వేద విద్యార్థులకు సంస్కృతి, సాంప్రదాయాలు, పురాణ ఇతిహాసాలు, సంస్కృతం, వేదం, శాస్త్రీయవిద్య తదితర వంటితోపాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం గురించి వివరించారు. ఈవో పెద్దిరాజుతో కలిసి ఆయన శివాజీ స్ఫూర్తికేంద్రాన్ని సందర్శించి పీఠాధిపతి కేంద్రం నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో వేదపాఠశాల మేనేజర్ రామకృష్ణ, వంశీ, లీగల్ అడ్వైజర్ గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

మాఘ పౌర్ణమి పూజలు

భ్రమరాంబి కా మల్లికార్జున స్వామి ఆలయంలో శుక్రవారం మాఘమాస పౌర్ణమి పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించినట్లు ఈవో పెద్దిరాజు తెలిపారు. సాయంత్రం స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను పల్లకీలో ఆసీనులుజేసి క్షేత్ర గిరిప్రదక్షిణ చేశారు. అమ్మవారికి లక్ష కుంకుమార్చన చేసి ఊయల, పలకీ సేవ నిర్వహించారు.

ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

- అదనపు కలెక్టర్ సీతారామారావు

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 23: ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ సీతారామారావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఇంటర్మీడియట్ చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్స్, కళాశాల ప్రిన్సిపాల్స్‌తో పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయడానికి భరోసా కల్పించాలన్నారు. ఈనెల 28 నుంచి మార్చి 19వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 13,871 మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలు రాయనుండగా అందులో మొదటి సంవత్సరం 6,837 మంది విద్యార్థులు, రెండో సంవత్సరం 7,034 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. ఇందు కోసం 32 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సకాలంలో ప్రశ్నాపత్రాలను కేంద్రాలకు చేరాలన్నారు. పరీక్షలు సజావుగా కొనసాగేలా సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలోనూ తప్పనిసరిగా తాగునీటి వసతి కల్పించాలన్నారు. మాస్ కాపీయింగ్‌కు ఆస్కారం లేకుండా సిట్టింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రశాంత వాతా వరణంలో, సజావుగా పరీక్షలు జరిగేలా ఆయా శాఖల అధికారులు అంకితభావంతో పని చేయాలని సూచించారు. సమీక్షా సమావేశంలో ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణ, ప్రభుత్వ పరీక్షల నిర్వహణాధికారులు, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, చీఫ్ సూపరింటెండెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులస మావేశంలో మాట్లాడుతున్నఅద నపుకలె క్టర్ సీతారామారావు

ఓటుహక్కు వినియోగంలో యువత ముందుండాలి

ఓటరు నమోదుపైఅవ గాహనకల్పి స్తున్న నోడల్‌అధి కారిఓ బులేశు

- జిల్లా నోడల్ అధికారి ఓబులేశు

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 23: 18 ఏండ్లు నిండిన యువతీ, యువకులు ఓటరుగా నమోదు చేసుకొని, ఓటు హక్కు వినియోగంలో ముందుండాలని పార్లమెంట్ ఎన్నికల నోడల్ జిల్లా అధికారి చిన్న ఓబులేశు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం నాగర్‌కర్నూల్ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో క్రమబద్ధమైన ఓటర్లు, ఎన్నికల భాగస్వామ్యం అనే అంశంపై స్వీప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడుతూ భారతదేశం ప్రజాస్వామ్య దేశమని, ప్రజలే ప్రభుత్వాలను ఏర్పాటు చేసే విధానంలో ఓటుహక్కు ఎంతో విలువైనదన్నారు. ఓటుతో దేశ భవిష్యత్‌ను మార్చుకోవచ్చన్నారు. 2024 ఏప్రిల్ 1 నాటికి 18 ఏండ్లు నిండిన యువతీ యువకులు ఫారం-6 ద్వారా ఓటరుగా నమోదు చేసుకోవడంతో పాటు తోటి వారిని ప్రోత్సహించాలని సూచించారు. అలాగే ఓటరు జాబితాలో మార్పులు, చేర్పుల కోసం దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా నూతనంగా ఓటరు నమోదుపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఓటు చైతన్యం కోసం నిర్వహించే స్వీప్ కార్యక్రమాల్లో యువత భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి ఓటరు ప్రతిజ్ఞ చేయించి, ఓటు విశిష్టత, నమోదుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కమర్‌షాజహాన్ సుల్తానా, డీఆర్‌డీఏ అదనపు అధికారి లక్ష్మీనారాయణ, ఏపీడీ శ్రీనివాస్, అధ్యాపకులు అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే లాస్యనందితకు ఘన నివాళి

వెల్దండలో ఎమ్మెల్యే లాస్యనందితచి త్రపటానికిని వాళులర్పిస్తున్నబీఆ ర్‌ఎస్‌నా యకులు

చారకొండలో ఎమ్మెల్యే లాస్యనందితచి త్రపటంవద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

వెల్దండ, ఫిబ్రవరి 23 : కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత మృతి తీరని లోటని మండల బీఆర్‌ఎస్ నాయకులు అన్నారు. శుక్రవారం ఔటర్ రింగ్‌రోడ్డులో కారుబోల్తా ప్రమాదంలో ఎమ్మెల్యే లాస్యనందిత మృతి చెందడం పట్ల బీఆర్‌ఎస్ నాయకులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జాతీయ రహదారిపై వెల్దండ చౌరస్తాలో ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమెఆత్మకు శాంతి కలగాలని మౌనం పాటించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాంరెడ్డి, మాజీ ఎంపీటీసీ కృష్ణయ్య, సింగిల్‌విండో డైరెక్టర్ శేఖర్, శ్రీనునాయక్, సాజ్యానాయక్, తాండ్ర జంగయ్య, ఆర్కెగౌడ్, శ్రీను, ఏకుల శ్రీను, నాగయ్య, బాలరాజు, కృష్ణయ్య ఉన్నారు.

ఊర్కొండలో..

ఊర్కొండ, ఫిబ్రవరి 23: కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్యనందిత హైదరాబాద్‌లో ప్రమాదంలో మృతి చెందడంతో మండల బీఆర్‌ఎస్ నాయకులు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ శ్రేణులు ప్రధాన కూడలిలో ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ రాధ, నాయకులు కామేష్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు గిరినాయక్, వైస్‌ఎంపీపీ అరుణ్‌కుమార్‌రెడ్డి, మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు వీరారెడ్డి, కొమ్ము శ్రీను, గోపి మల్లేశ్, సందీస్ పాల్గొన్నారు.

చారకొండలో..

చారకొండ, ఫిబ్రవరి 23 : రోడ్డు ప్రమాదంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే లాస్యనందిత అకాల మరణం తీరని లోటని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిరుసనగండ్ల ఎంపీటీసీ లక్ష్మణ్‌నాయక్, అగ్రహారంతండా మాజీ సర్పంచ్ ప్రశాంత్‌నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ కొండల్‌గౌడ్, యూత్ అధ్యక్షుడు చండీశ్వర్‌గౌడ్, నాయకులు రామకృష్ణ, మహేశ్, ఫూల్‌సింగ్, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

వంగూరులో..

వంగూరు, ఫిబ్రవరి 23 : రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సికింద్రాబాద్ కంటోన్మెంట్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే లాస్యనందితకు శుక్రవారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు గణేశ్‌రావు, జెడ్పీ కో-ఆప్షన్ హమీద్, ఎల్లాగౌడ్ పాల్గొన్నారు.

ఐఈఆర్పీ ఉపాధ్యాయులను క్రమబద్ధీకరించాలి

అమ్రాబాద్, ఫిబ్రవరి 23 : ప్రభుత్వ పాఠశాలలోని దివ్యాంగ విద్యార్థులకు విద్యా బోధన చేస్తున్న ఐఈఆర్పీ ఉపాధ్యాయులను క్రమబద్ధీకరించాలని ప్రత్యేక ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు మాధని రాఘవేందర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రం లో 996 మంది ఐఈఆర్పీ ఉపాధ్యాయులు 20ఏండ్లుగా కాంట్రాక్ట్ పద్ధతిలో విద్యాబోధన చేస్తున్నారన్నారు. వీరికి అన్ని అర్హతలు ఉన్నా ప్రభుత్వం క్రమబద్ధీకరణపై ఆలోచించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత సెప్టెంబర్‌లో సమగ్రశిక్ష ఉద్యోగులు ధర్నా చేస్తున్న సమయంలో ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి ధర్నా ప్రాంగణానికి చేరుకొని కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సమగ్రశిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని హామీ ఇచ్చినట్లు ఆయ న తెలిపారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి స్పందించి ఐఈఆర్పీ ఉపాధ్యాయులను క్రమబద్ధీకరించాలని కోరారు.

విద్యార్థులు ఉపాధ్యాయులైనవే ళ

అచ్చంపేటలో బొమ్మన్‌పల్లిలో ఉపాధ్యాయులుగావ్యవ హరించినవిద్యా ర్థులు

లింగాల/అచ్చంపేట/ఉప్పునుంతల/చారకొండ, ఫిబ్రవరి 23: లింగాలలో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పర్వతాలు, ప్రత్యూష, ఉపాధ్యాయులు పాల్గొన్నా రు. అచ్చంపేట మండలంలోని బొమ్మన్‌పల్లి పాఠశాలలో స్వపరిపాలన జరుపుకొన్నారు. సమావేశంలో ఎంఈవో రామారావు, నోడల్ అధికారి జీహెచ్‌ఎం కుమార్ పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఉప్పునుంతలలో జెడ్పీ ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని జరుపుకొన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. చారకొండ మండలంలోని జూపల్లి జెడ్పీఉన్నత పాఠశాలలో స్వయం పాలన నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం అమరేందర్ పాల్గొన్నారు.

నేడు సామాజికత నిఖీ ప్రజావేదిక

బల్మూరు, ఫిబ్రవరి 23 : మండలంలో చేపట్టిన ఈజీఎస్ పనుల సామాజిక తనిఖీపై శనివారం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ప్రజావేదిక నిర్వహించనున్నట్లు ఏపీవో సువర్ణ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ప్రజావేదికకు ఉపాధి కూలీలు, ఆయా గ్రామాల ప్రజలు, ఇతర అధికారులు హాజరు కావాలని సూచించారు.

నేడు రథోత్సవం

పెంట్లవెల్లి, ఫిబ్రవరి 23: వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు మూడు రోజులుగా వైభవంగా కొనసాగుతున్నాయని ఆలయ ట్రస్ట్ చైర్మన్ జంగా జీవన్‌కుమార్ తెలిపారు. శుక్రవారం అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. శనివారం రథోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ ట్రస్ట్ చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమానికి మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్యఅతిథిగా హాజరుకానున్నరన్నారు.

మాజీ ఎమ్మెల్యేని విమర్శించే స్థాయిలేదు

కొల్లాపూర్ రూరల్, ఫిబ్రవరి 23: కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డిని విమర్శించే స్థాయి మాజీ వైస్ ఎంపీపీ బోజ్యానాయక్‌కు లేదని ఎంపీటీసీలు శంకర్, పాండు నాయక్, బిచ్చయ్య అన్నారు. శుక్రవారం మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి ఇంట్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎంపీటీసీగా గెలిపించి వైస్ ఎంపీపీ పదవి ఇవ్వడంతో పాటు ఎంపీపీగా భాధ్యతలు అప్పజెప్పిన మాజీ ఎమ్మెల్యే బీరంపై బోజ్యానాయక్ ఆరోపణలు చెయడం అర్థరహితమన్నారు. సమావేశంలో బీఆర్‌ఎస్ ప్రజా ప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో నడుచుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో గోవిందరాజులు

- డీఈవో గోవిందరాజులు

నాగర్‌కర్నూల్‌టౌన్, ఫిబ్రవరి 23 : విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే క్రమశిక్షణతో నడ్చుకోవాలని డీఈవో గోవిందరాజులు సూచించారు. శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా జెడ్పీ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యాంశాల్లో నైపుణ్యం వెలికి తీయడానికే సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులువిద్యార్థులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సీతారామచంద్రస్వామి ఉత్సవాలు

కల్వకుర్తి రూరల్, ఫిబ్రవరి 23 : మండలంలోని రఘుపతిపేట అనుబంధ గ్రామం రామగిరిలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆలయ ఆవరణలో నాటక బృందం నిర్వహించిన ల వకుశ నాటక ప్రదర్శన పలువురిని అలరించింది. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ భీమయ్య, బాలస్వామి, బచ్చయ్య, అంజయ్యగౌడ్, నాగరాజు, హరీశ్‌రెడ్డి ఉన్నారు.

నేటి నుంచి వేంకటేశ్వరస్వామి ఉత్సవాలు

కోడేరు, ఫిబ్రవరి 23: మండల కేంద్రం లో వెలసిన వేంకటేశరస్వామి బ్రహ్మోత్సవా లు శనివారం నుంచి ఈనెల 26వ తేదీ వర కు నిర్వహించనున్నట్లు అర్చకులు రాఘవేంద శర్మ శుక్రవారం ప్రకటనలో తెలిపారు.

రేపు మట్టివాసన పుస్తకావిష్కరణ

నాగర్‌కర్నూల్‌టౌన్, ఫిబ్రవరి 23 : జిల్లా కేంద్రంలోని నేషనల్ హైస్కూల్‌లో నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 25న ప్రముఖ కవి యడవల్లి నాగరాజు రచించిన మట్టి వాసన కవిత్వ పుస్తకావిష్కర ణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సాంస్కృతిక వేదిక అధ్యక్షుడు వనపట్ల సుబ్బయ్య, వహీద్‌ఖాన్ శుక్రవారం సంయుక్త ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లికార్జున్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమానికి కవులు, సాహిత్య అభిమానులు పాల్గొనాలని కోరారు.

ఇంటివద్దే వైద్య సేవలు

నాగర్‌కర్నూల్‌టౌన్, ఫిబ్రవరి 23 : రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని శ్రీపురంలో సంచార వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి వెళ్లి వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేసినట్లు రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా కార్యదర్శి తెలిపారు. కార్యక్రమంలో కుమార్, ప్రసాద్ పాల్గొన్నారు.

పరీక్షా ప్యాడ్లు పంపిణీ

కల్వకుర్తి, ఫిబ్రవరి 23 : మండలంలోని తాండ్ర గ్రామంలో జెడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం 10వ తరగతి విద్యార్థులకు క్లాస్‌మేట్ క్లబ్ ఆధ్వర్యంలో పరీక్షప్యాడ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో శ్రీధర్, రాఘువేందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పశువులకు టీకాల పంపిణీ

కల్వకుర్తి రూరల్, ఫిబ్రవరి 23 : పశువులకు తైలేరియా వ్యాధితో చాలా ప్రమాదం వాటిల్ల నుందని పశువులకు తైలేరియా వ్యాధి సోకకుండా అప్రమత్తంగా ఉండాలని గుండూరు పశువైద్యశాల వైద్యుడు శ్రీనాథ్ కోరారు. శుక్రవారం మండలంలోని ఎంగంపల్లిలో పశువులకు 200 టీకాలను వేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది లక్ష్మి, నాగరాజు ఉన్నారు.

నర్సరీల పరిశీలన

కల్వకుర్తి రూరల్, ఫిబ్రవరి 23 : మండలంలోని రఘుపతిపేట గ్రామాన్ని శుక్రవారం ఎంపీవో దేవేందర్ సందర్శించారు. ఈ సందర్భంగా నర్సరీలను సందర్శించి హరితహారంలో భాగంగా గ్రామంలో నాటేందుకు అవసరమైన విధంగా మొక్కలను సిద్ధం చేయాలన్నారు. అనంతరం పంచాయతీ కార్యాలయంలో రికార్డులను పరిశీలించి గ్రామంలో వందశాతం ఇంటి పన్నులను సేకరించాలని సూచించారు.

హెచ్ఎంకు సన్మానం

పెంట్లవెల్లి, ఫిబ్రవరి 23: మండల కేంద్రంలోని జెడ్పీ హెచ్‌ఎం బలరామకృష్ణారావుని శుక్రవారం పీఆర్టీయూ జిల్లా గౌరవాధ్యక్షుడు రామచందర్‌రావు ఉపాధ్యాయులతో కలిసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీదర్, నర్సింహ, అర్జున్‌గౌడ్ పాల్గొన్నారు.

ఫెస్టిసైడ్ లైసెన్స్‌లు ఆన్‌లైన్ చేసుకోవాలి

తిమ్మాజిపేట, ఫిబ్రవరి 23 : మండలంలోని ఫెస్టీసైడ్ డీలర్లు తమ లైసెన్స్‌లు ఆన్‌లైన్ చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి కమల్‌కుమార్ సూచించారు. శుక్రవారం రైతు వేదికలో డీలర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో లైసెన్స్ రెన్యువల్ మాన్యువల్ విధానంలో ఉండేదని ప్రస్తుతం ఆన్‌లైన్‌లో చేసుకోవాలన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

బిజినేపల్లి, ఫిబ్రవరి 23: విద్యార్థులు ప్రణాళికా బద్దంగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం గురుకుల పాఠశాలలో పదో తరగతి, ఇంటర్ విద్యార్థులకు నిర్వహించిన వీడ్కోలు సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుమతి, ఇన్‌చార్జి ఎంఈవో భాస్కర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల తనిఖీ

కోడేరు, ఫిబ్రవరి 23: మండలంలోని ఆయా గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను శుక్రవారం తాసీల్దార్ విజయ్‌కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్ సమస్యతో పాటు ఇతర సౌకర్యాలు ఉన్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు.

వైద్యశిబిరం విజయవంతం

నాగర్‌కర్నూల్‌టౌన్, ఫిబ్రవరి 23 : జిల్లా కేంద్రంలోని జిల్లా రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యాలయంలో శుక్రవారం మెడివిజన్ దవాఖాన ఆధ్వర్యంలో నిర్వహించిన కంటి వైద్య శిబిరం విజయవంతమయ్యింది. శిబిరాన్ని జిల్లా అధ్యక్షుడు రాంచంద్రారెడ్డి ప్రారంభించగా వారి కుటుంబ సభ్యులకు పరీక్షలు చేశారు. కార్యక్రమంలో వెంకటశెట్టి, ప్రభాకర్, వేణుగోపాల్, నర్సింహాగౌడ్, పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

బిజినేపల్లి, ఫిబ్రవరి 23: మండలంలోని పాలెంలో 11వ వార్డులో సీసీ రోడ్డు పనులను శుక్రవారం ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. కార్యక్రమంలో నాగరాజు, రాములు, రామకృష్ణ, శేఖర్, యాదగిరి, రమేశ్, అమరేందర్ పాల్గొన్నారు.

వెల్దండలో..

వెల్దండ, ఫిబ్రవరి 23 : మండల కేంద్రంలోని ముదిరాజుకాలనీలో సీసీ రోడ్డు పనులకు భూమిపూజ చేసి ప్రారంభించారు. ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ప్రారంభించినట్లు తెలిపారు.

నేడు ఎమ్మెల్యే రాక

చారకొండ, ఫిబ్రవరి 23 : మండలంలోని సిరుసనగండ్ల సీతారామచంద్రస్వామి ఆలయ ఆవరణలో పలు అభివృద్ధి పనుల కు శంకుస్థాపన చేయడానికి శనివారం ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ రానున్నట్లు మండల అధ్యక్షుడు బాలరాంగౌడ్ శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. అధికారులు, నాయకులు హాజరుకావాలని ఆయన కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★హైదరాబాద్‌లో అర్జెంటుగా కొండాపూర్‌కి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం, భోజనం, వసతి కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.
NT-313897-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794